# ఆరో ప్రాణం

## పాలకూర శ్రీతాలత

నగజ వల్లభరావు ఆరో ప్రాణం పేకాట. నిద్రాహారాలు మానేసి వుండగలడు గానీ పేకాట మాత్రం మానలేడు. ఇంత ఘంటాపదంగా ఎలా చెప్పగలుగుతున్నానంటే మహాశివ రాత్రిరోజు అతడు ఉపోషం వుండి జాగారణ చేస్తాడు. కానీ ఆ రాత్రంతా అతను పేకాడతాడు. అందువల్ల అతనికి నిద్రలేకపోయినా పేకాట వుండితీరాలన్న విషయం రుజువు అవుతోంది.

"మీరు జీవితంలో దూరం చేసుకోదల్చుకోనివి ఏమిటి?" అని ఎవరైనా అడిగితే ఠక్కున "పేక ముక్కలు" అని జవాబు చెప్తాడు. పేకముక్కల కంపెనీ వాళ్లు అతన్ని తమ ప్రకటన కోసం వాడుకోవాల్సిందే.

"నేనింత ఉత్సాహంగా ఉండటానికి కారణం పేకముక్కలు. ఆఫీసులో నేను పడ్డ శ్రమ మొత్తం రెండు ఆటలు ఆడేసరికి పోతుంది. నేను ఎల్లప్పుడూ పేకముక్కలు జేబులో వుంచుకుంటాను. అదే నా ఆరోగ్యానికి చిట్కా. లోకల్ ట్రైన్‌లో పదినిముషాలు టైము దొరికినా పేకాడుకుందుకు నేను సిద్ధం..." అంటాడు.




అందులో అతను లాభం సంపాదించేది తక్కువ. నష్టం ఎక్కువగా వస్తుంది. అయినా అతను బాధపడడు.

"పేక ఆడుతున్నంత సేపూ నాకు కలిగే ఆనందం నాకు వచ్చేనష్టం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ. అందుకే ఆడతాను. అసలు పేకాటను ఇంటర్నేషనల్ లెవెల్లో డెవలప్ చెయ్యాలి. క్రికెట్ అంటే అందరూ పడిఛస్తారు కానీ ఏముంది అందులో? పేకాటలో వున్న మజా ఇంకెందులో లేదు" అంటాడు.

అతని భార్య గిరిజ చాలసార్లు పేకాట వద్దని చెప్పింది.

"ఎందుకంటే డబ్బు దండగ పన్లు... కడుపునిండేనా... కాలునిండేనా... ఇంతవరకూ ఎన్నివేల రూపాయలు పోగొట్టుకున్నారో లెక్కవుందా? మానెయ్యకూడదూ ఈ అలవాటు"

అంతే... ఉగ్రరూపుడై పోయాడు... తోకతొక్కిన తాచులా లేచాడు"

"నోర్ముయ్... నాకు పేకాట చాలా ముఖ్యం నీకంటే గూడా..."

ఆశ్చర్యపోయింది గిరిజ.

"నాకంటే కూడా... మీకు ఆ ప్రాణంలేని వెధవ పేకముక్కలు నా కంటే ఎక్కువా?"

"అవును... నువ్వు నా జీవితంలోకి నా పెళ్లి అయినపుడు... అంటే పాతిక సంవత్సరాల క్రితం ప్రవేశించావు. కానీ ఈ పేకముక్కలు అంతకంటే అయిదు సంవత్సరాలు ముందుగా... నా జీవితంలో ప్రవేశించాయి.. రూలు ప్రకారం నీతో వున్న సంపర్కం కంటే ఆ ముక్కలంతోనే ఎక్కువకాలం వుందికదా... అందుకే అవి నాకు నీ కంటే ఎక్కువ... అర్థం అయ్యిందా..."

జేబులోంచి పేకముక్కలు తీసి




భార్య చూస్తుండగా ఒకసారి దాన్ని ముద్దు పెట్టుకుని ఆ తర్వాత మళ్లీ జేబులో పెట్టుకున్నాడు.

బుగ్గలు నొక్కుకుని ఆశ్చర్యపోయింది గిరిజ. ఆ తర్వాత నుదురుకొట్టుకుని వింతించింది.

'నా ఖర్మ ఇలా కాలిపోయింది. ప్రాణంలేని పేకముక్కల కంటే నేను అధ్వానం అయిపోయాను...' అనుకుంటూ ముక్కు చీదుకుంది.

నగజ వల్లభరావు అది చూసాడు.

"నువ్వు ఏడ్చినా మొత్తుకున్నా నా అభిప్రాయం మారదు" ముక్కు చీదకు... అసలే జలుబుతో బాధపడుతున్నావు కూడా..." అన్నాడు.

ఆదివారం వచ్చిందంటే నగజ వల్లభరావు కొంప క్లబ్బే. అరడజను మంది స్నేహితులు వచ్చేస్తారు. గోలచేస్తారు. పేకాడుతారు. అంతేకాక వాళ్ళందరికీ కాఫీ, టిఫిన్లు అందచెయ్యవల్సిన బాధ్యత గిరిజది. ఇది నెలకొకసారి జరిగే భాగోతం కాదు ప్రతి వారం జరుగుతుంది.

పేకాట మిత్రుడొకడు గిరిజ ఇచ్చిన ఉప్మాతింటూ "వల్లభరావుగారూ! ఈసారి ఉప్మాలో జీడిపప్పు వేసినట్లు లేదు..." అన్నాడు అందుకు వల్లభరావు నొచ్చుకుని.

"సారీ.... పొరపాటయింది.. మా ఆవిడకు చెప్తాను..." అన్నాడు. అదిచూసిన గిరిజకు ఒళ్లుమండింది..

అతనికి ఇంట్లో వాళ్లకంటే పేకాట మిత్రులే ఎక్కువైనందుకు కోపం వచ్చింది.

"అమ్మా!... ఏమిటీగోల?... శలవురోజు వస్తేచాలు నాన్నగారు ఎవర్నో తీసుకొచ్చి పేకాడుతూ న్యూసెన్సు చేస్తున్నారు. నాకు పరీక్షలు దగ్గరపడుతున్నాయి. చదువుకోవాలని కూర్చుంటే ఏకాగ్రత కుదిరిచావదు... ఏం చెయ్యను?" అనేవాడు గిరిజ కొడుకు కోదండం... డిగ్రీ కోర్సు ఫైనల్ ఇయర్‌లో వున్నవాడు.

దీర్ఘంగా నిట్టూర్చింది గిరిజ.

"ఏం చెయ్యను నాయనా!.. నేను ఆయనకు చెప్పిచెప్పి విసిగిపోయాను. ఆయనకు ఎంతసేపూ ఆ ధ్యాస తప్పించి వేరే ఏం పట్టదు... నీ చదువు పాడవుతోందని నువ్వే చెప్పు... ఆయన వింటారేమో?" అంది.

ఆ ఆదివారం సాయంత్రం పేకాట ముగియగానే ఆయన మిత్రులు వెళ్లిపోయారు మళ్లీ వారం కలుస్తామని చెప్పి.


"నాన్నగారూ... మీతో ఒక విషయం చెప్పాలి..." అన్నాడు కోదండం.

ఆయన పేకముక్కలు సర్దుతూ "చెప్పు" అన్నారు.

ముక్కలు వేస్తాను." అన్నాడు నగజవ ల్లభరావు.

బిత్తరపడి చూసాడు కోదండం.

"చాల్లెండి. మీకున్న ఈ జాడ్యం గురించి నేను ఏడుస్తున్నది చాలు. దాన్ని




"మీరు పేకాట మానెయ్యాలి..." అన్నాడు.

ఆశ్చర్యపోయాడు నగజ వల్లభరావు.

"మీరు ఆత్మహత్య చేసుకోవాలి...." అని కొడుకు చెప్పినట్లు అన్పించింది.

"వీల్లేదు..." అన్నాడు.

"ఎందుకని?" ధైర్యంగా అన్నాడు కోదండం.

"దాన్ని విడిచి నేను బ్రతకలేమకనుక..."

"ఆ కారణంగా నా చదువు పాడవుతోంది..."

"ఒకపని చెయ్యి... ప్రతి ఆదివారం ఏ స్నేహితుడి ఇంటికైనా వెళ్లిపో. అక్కడే చదువుకో. అదే దీనికి పరిష్కారం."

"మీరు ఇలా అంటారని అనుకోలేదు."

"అప్పుడప్పుడు అనుకోనివి జరుగుతుంటేనే జీవితంలో మజా వస్తుందిరా." చిరునవ్వుతో అన్నాడు నగజ వల్లభరావు.

నర్లు మండుకొచ్చింది కోదండంకి. కన్నతండ్రితో ఎంత నిష్కర్షగా మాట్లాడగలడు?

"ఏముంది నాన్నా ఆ పేకముక్కల్లో?"

"పాయసం ఎంత బాగుంటుందో దాన్ని తాగనివాడికి తెలియదు. కూర్చో. నీక్కొంచెం ఆట నేర్పుతాను. ఆ తర్వాత అందులో వున్న మజా ఏమిటో నేను వివరించి చెప్పక్కర్లేకుండా నీకే తెలుస్తుంది. ఇతరులకి ఆ విషయం చెప్పగల స్థితిలో వుంటావు. కూర్చో నీకు

నాడికి నేర్పి నా బాధ రెట్టింపు చెయ్యక్కర్లేదు" అంది గిరిజ.

"అమ్మా! నీకు ఆ బెంగ అనవసరం. నేను నాన్నగారిలా తయారుకాను. పేకముక్కలంటే వాటిని పాములా భావిస్తాను. వాటిని చేతిలోకి తీసుకోవాల్సిన పరిస్థితి కల్పించుకోను." అన్నాడు కోదండం.

గర్వంగా కొడుకువైపు చూసింది గిరిజ.

"చూడండీ... వాడు సాక్షాత్తు శ్రీరామచంద్రుడు వాడు నా కొడుకు అని చెప్పకుందుకు గర్వపడుతున్నాను. వాడికి నా పోలికలు వచ్చాయి. మీ పోలికలు రప్పించనందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పకోవాలి" అంది గిరిజ.

"గిరిజా" అన్నాడు కోపంగా నగజవ ల్లభరావు.

మాట్లాడలేదు గిరిజ.

"ఏమిటి నీ ఉద్దేశ్యం? నన్ను అంత చవటలా లెక్కకడుతున్నావా? నేను ఏదో దొంగతనం చేసినట్టు ఎందుకు అరుస్తావు? నేను నా సంపాదన నాకు నచ్చిన తీరులో ఖర్చుపెట్టుకుంటు న్నాను.. ఈ విషయంలో నువ్వు లెక్చర్ ఇవ్వనవల్సిన పనిలేదు.. అండర్ స్టాండ్?" అన్నాడు రుద్రమూర్తిగా మారి.

కళ్లనీరు కుక్కకుంది గిరిజ.

తల్లిని దగ్గరకు తీసుకున్నాడు కోదండం.

"నువ్వు బాధపడకు అమ్మా? నా చదువు ఏదోలా చూసుకుంటాలే. నాన్నను మార్చడం బ్రహ్మతరం కాదు.

జరగని పని జరపాలని ప్రయత్నించి భంగపడటం కంటే ఊరుకోవడం మంచిది" అన్నాడు కోదండం.

"బాగా చెప్పావు బాబూ! నా అదృష్టం ఇంతే అని సరిపెట్టుకుంటాను. ఏం చెయ్యను?" అంది గిరిజ.

"వెరీగుడ్. అలా మీ మానాన మీరు పడివుండండి. నా పేకాట జోలికి వచ్చి నన్ను రెచ్చగొట్టకండి... ఊరుకున్నంత ఉత్తమం, బోడిగుండంత సుఖం వుండదని సామెత" అన్నాడు నగజవ ల్లభరావు గట్టిగా నవ్వుతూ.


"పేకాట మీ ఆరోప్రాణం అనుకుంటాను.." అన్నాడు కోదండం వ్యంగ్యంగా.

"అవును. దాన్ని మొదటి ప్రాణంగా మార్చుకుందుకు ప్రయత్నించాను కానీ పంచప్రాణాలు లేకపోతే నేనే వుండను. అందుకే గత్యంతరం లేక దాన్ని ఆరోప్రాణంగానే వుంచుకున్నాను" కుండబద్దలు కొట్టినట్లు అన్నాడు.

"పదమ్మా..." అంటూ తల్లితోపాటు వెళ్లిపోయాడు కోదండం.

భార్యవంక, కొడుకువంకా వింతగా చూసి నవ్వుకున్నాడు నగజవల్లభరావు.

ఒక సంవత్సరం గడిచిపోయింది. కోదండం చదువు ముగిసింది. అదృష్టవశాత్తూ ఉద్యోగం కూడా దొరికింది వేరే ఊర్లో. ఆరునెలలు ఒంటరిగా వుంటూ ఉద్యోగం చేసుకుంటున్నప్పుడు ఇంటికి ఉత్తరం రాశాడు తనకు హోటల్ భోజనం పడటం లేదనీ వండుకోవడం చాతకాదనీ. బ్రహ్మచారి ఎవరైనా ఇంటికి అలాంటి ఉత్తరం రాస్తే అర్థం "నాకు పెళ్లి చెయ్యండి" అని ఇండైరక్టుగా




అడగటమే. ఆ విషయం అర్థం చేసుకున్న గిరిజ భర్తను పోరింది కొడుక్కి పెళ్లి సంబంధం చూడమని.

"నాతో సమానంగా ఎవరికైతే పేకాట మీద ఆసక్తి వుంటుందో వాడి కూతుర్నే నా కొడుక్కి చేస్తాను" అన్నాడు నగజవల్లభరావు.

నెత్తి మొత్తుకుంది గిరిజ.

"ఇదేమిటండీ బాబూ! శివధనస్సు ఎత్తిన వాడికే తన కూతుర్ని ఇచ్చి పెళ్లిచేస్తానని జనకమహారాజు చెప్పిన ట్లు..."

"అవును. వియ్యానికి, నెయ్యానికి, కయ్యానికీ సమ ఉజ్జీ కావాలన్నారు పెద్దలు" భర్తతో వాదించ దల్చుకోని గిరిజ మాట్లాడక ఊరుకుంది.

ఒకనెల గడిచిపోయింది. హోటల్ భోజనం పడటంలేదంటూ కోదండం మరొక ఉత్తరం రాసాడు.

గిరిజ తన చెల్లెలు దగ్గరకు వెళ్లి తిరిగి వస్తుంటే రైల్లో ఒకావిడతో పరిచయం అయింది. ఆమె పేరు కావేరమ్మ. ఆమె తనకూతురు పద్మాక్షితో ప్రయాణం చేస్తోంది. మాటల్లో కావేరమ్మ తన బాధ వెళ్లబుచ్చింది.

"మా ఆయన పేకాటలో వేలకువేలు పోగొట్టుకున్నారు. ఒక్కగానొక్క కూతురుంది. ఈరోజు ఆ నష్టం కారణంగా దీని పెళ్లి చెయ్యలేకపోతున్నాం." పద్మాక్షిని పరీక్షగా చూసింది గిరిజ. అందంగా చక్కగా వుంది. ఆ పిల్లను తన కోడలుగా చేసుకోవచ్చని తోచింది.


అందుకే వాళ్ల చిరునామా తీసుకుని తన కొడుకు గురించి చెప్పింది.

కావేరమ్మ ఆనందంతో తన భర్తను పెళ్లిగురించి సంప్రదించడానికి పంపుతానని చెప్పి చిరునామా తీసుకుంది.

మరొక రెండురోజుల తర్వాత ఒకాయన వచ్చాడు నగజ వల్లభరావు దగ్గరకు. ఆయన తనపేరు ఫణిశయనరావనీ, పద్మాక్షి తండ్రిననీ

## వ్యాసపీఠం

# గోకులమే గోలోకం! బృందావనంలో నక్కగా పుట్టినా మంచిదే!



శ్వేత వరాహకల్పం, ద్వాపరాంతం, కలియుగారంభకాలంలో భగవంతుడు ఈ భూమిని పునీతం చేశాడు. భగవంతుని నిత్యధామము, దివ్యధామమూ అయిన గోలోకం భూతలంమీద గోకులంగా మూర్తీభవించింది.

నామంలో, అర్థంలో, స్వరూపంలో కూడా గోకులం గోకులానికి పర్యాయవాచకమైంది. అక్కడున్న బృహద్వనం బృందావనంగా విలసిల్లింది. అక్కడి చెట్లు వేములుగా, లతా నికుంజాలుగా, తృణదళాలుగా, పశుపక్షులుగా కీట భృంగాలుగా, నరనారులుగా, బాలవృద్ధులుగా గోలోకవాసులే మూర్తిమంతమయ్యారు.

యుగయుగాలనాటి వేదాల కోర్కెలు సఫలమయినాయి. వేదమూర్తుల చిరకాల లక్ష్యం సిద్ధించింది. మహర్షుల తపస్సు, వారి సాధన పరిశుద్ధి, స్నేహ స్నిగ్ధత. గోకులమంతటా అలముకొని, అక్కడ నానాజీవుల రూపాలతో వెలసి శ్రీకృష్ణభగవానుని త్రిజగన్మోహనరూపాన్ని దర్శించడానికి సిద్ధమయింది.

గోకులంలో ఎక్కడ చూచినా ఆవుల సావిడులే. అక్కడి గోధూళిని కామధేనువు అలంకరించుకొన్నది. ఆ గోవుల అంభారవాలతో శ్రుతులు సార్థకమయినాయి. వాటి ధవళ క్షీరంతో క్షీరోదకశాయి అయిన శ్రీకృష్ణభగవానునికి సంతృప్తి కలిగింది.

ఈవిధంగా గోలోకం భూతలంమీద మూర్తీభవించి సృష్టికర్తకు యశస్సును సంపాదించిపెట్టింది. యమునానదీ తీర ప్రదేశాన్ని ఆత్మసాత్కృతం చేసుకొని గోలోకం భూలోకానికి ధన్యత కలిగించింది.

దివ్యులు, ముక్తులు, పుణ్యులు నానా రూపాలతో గోకులంలో పుట్టి, శ్రీకృష్ణ లీలా విభూతికి రంగస్థలం సిద్ధంచేశారు. అనేక జన్మలెత్తి శ్రీకృష్ణునితో ఆటలాడే పుణ్యాత్ములు అక్కడ పుట్టారు. మహా తపస్సు చేసినా కామాన్నీ, అభిమానాన్నీ వదలలేని ఋషులు గోకులంలో గోవులుగా జన్మించారు. ముక్తులు గోపికలుగా అవతరించారు.

ఆనాడు నందుడు తనకు మగపిల్లవాడు జన్మించినందుకు ఆనందంతో బ్రాహ్మణులకు వేలకొలది గోవులను దానం చేశాడట. ఒక బ్రాహ్మణుడు తనకు దానమిచ్చిన గోవులను వెంటబెట్టుకొని తనింటికి వెళ్లాడు. ఇంటిముందు, ఇంటివెనుక, ప్రక్కన ఎన్నో ఆవులను చూచి అతని భార్య ఇన్ని ఆవులు మనకెందుకు?'' అని ఆగ్రహించింది.

''నంద మహారాజిచ్చాడు'' అన్నాడు బ్రాహ్మణుడు. ''ఎందుకు?'' అడిగింది బ్రాహ్మణి.

''నీకు ఇంకా తెలియదా? యశోదమ్మ మగపిల్లవాణ్ని కన్నది'' అన్నాడతడు. ఆ మాటతో బ్రాహ్మణి కోపం మటుమాయమయింది. సంతోషం ఆమె ముఖంలో విప్పారింది. యమునానదిలాగా ఉప్పొంగి పరవళ్లు త్రొక్కింది యశోద ఇంటికి. గోకులంలో ఉన్న గోపికలందరు శ్రీకృష్ణ జననవార్తవిని నందునింటికి పరుగులు తీశారు. నవవిధ భక్తులు భగవంతునికి అభిముఖంగా పరుగెత్తినట్లు.

శ్రీకృష్ణుని వేణుగానంతో ప్రకృతి పులకించింది. ఆ శ్యామసుందరుని పాదముద్రతో బృందావనం పరిమళించింది. శ్రీకృష్ణుని దివ్యమంగళ రూపం, ఆయన శ్యామలవర్ణం, పీతాంబరం, శరీరసౌష్ఠవం, ఆ యుగం వారికి ఆకర్షణీయమే కాకుండా సహస్ర శతాబ్దులకు చెందిన కవులకు వర్ణనీయ వస్తువయింది. బాలకృష్ణుని రూపం గ్రామీణులైన గోపికా గోపకులకే కాకుండా మధురా నగరవాసులకు కూడా ఆనంద ప్రదమయింది. అంపశయ్యమీద పరుండిన భీష్మ పితామహుడు కూడా త్రిజగన్మోహనమైన శ్రీకృష్ణమూర్తిని కీర్తించాడు.

సౌఖ్యానందాలులేని శిలారూపం పొందడమే ముక్తి అంటారు తార్కికులు. ముక్తావస్థలో ఆనందధామమైన గోలోకంలో, నిత్య బృందావనంలో సరస విహారంకోరే వైష్ణవ జనులు తార్కికుల నిరానంద ముక్తిని, నీరస కల్పనను ఈసడిస్తారు. బృందావన సరస నికుంజాలలో నక్కగా జీవించడానికైనా ఒప్పుకుంటాము. కానీ సుఖంలేని తార్కికుల ముక్తి నాకక్కరలేదంటాడు ఒక కవి.

''వరం బృందావనే రమ్యే
సృగాలత్వం వృణోమ్యహం
వైశేషికోక్త మోక్షస్య
సుఖలేశ వివర్జితాత్''

*

చెప్పాడు. రైల్లోవిషయం గిరిజ చెప్పింది.

''ముందు రెండు ఆటలు వేద్దాం. మీరు నాతో పేక ఆడి నేను నిర్ణయించుకుంటే చాలు. కట్నంలేకుండా నాకొడుక్కి మీ పిల్లను చేసుకుంటా..'' అన్నాడు పేకముక్కలు తీసి.

ఫణిశయనరావు ఆనందంగా తల ఊపాడు.

భార్యకు జీడిపప్పు వేసి ఉప్మా చెయ్యమని పురమాయించి పేకముక్కలు పంచాడు నగజవల్లభరావు.

మొదటి ఆటలో నగజవల్లభరావు ఓడిపోయాడు. అయినా సంతోషించాడు ఫణిశయనరావు చాతుర్యం తలుచుకుని.

రెండో ఆటలో ఫణిశయనరావు ఓడిపోయాడు. అందుకు నగజవల్లభరావు సంతోషించాడు గెలిచినందుకు.

మూడో ఆట ఎంతకీ తెమలడంలేదు... ఇద్దరూ ఈదుస్తున్నారు.

ముక్కలు క్రిందపడేసి ఫణిశయనరావుని కౌగిలించుకుని—

''బావగారూ...'' అన్నాడు ఆనందంగా నగజవల్లభరావు.

''మా అమ్మాయి..'' కొంచెం నసిగాడు ఫణిశయనరావు.

''మా కోడలు అయిపోయినట్లే...''

''మీ అబ్బాయికి నచ్చడం వగైరాలు''

''ఎందుకు నచ్చదు?... మీరేం గాభరా పడకండి''

ఆ తర్వాత కోదండంని రప్పించారు. పిల్లచూపులు జరిగాయి. అదే పెళ్లిచూపులు. నచ్చిందన్నాడు.

మరొక నెలరోజుల తర్వాత పెళ్లి అయిపోయింది.

కాపురం పెట్టాడు. ఆరునెలల తర్వాత గిరిజ కొడుకునీ, కోడల్నీ చూడ్డానికి వెళ్ళింది.

ఆరోజు శనివారం..

''రేపంతా పేంట...'' అంది పద్మాక్షి.

''అంటే?'' అర్థంకాక అడిగింది గిరిజ.

''ఏముంది? రేపు ఆయన స్నేహితులందరూ వస్తారు. ఇల్లంతా ఒక క్లబ్బు అవుతుంది. రోజంతా పేకాట...''

ఆశ్చర్యపోయింది గిరిజ.

''కోదండం పేకాడుతాడా?''

''మీకు తెలియదా? పెళ్లికాకముందు నుంచీ ఆయనకు ఆ అలవాటు వుందట. మా నాన్నకున్న పేకాట పిచ్చిలో నేను చాలా చేదు అనుభవం సంపాదించుకున్నాను. చివరికి ఈయనకు కూడా ఈ అలవాటు వుండటం బాధకల్గిస్తోంది.''

వింటోంది గిరిజ.

''అక్కడికీ ఆయనకు నచ్చచెప్పడానికి ప్రయత్నించాను.

వింటేగా. ఏ విషయం గురించి నేను చెప్పినా వింటారటగానీ పేకాట గురించి మాట్లాడవద్దని అంటారు. ఆయన జీవితంలో నాకంటే ముందు పేకముక్కలు ప్రవేశించాయట. అందుకని నా కంటే వాటికే ఎక్కువ విలువ ఇస్తారట... ఇదంతా కాక మరొక బెడద ఏమిటంటే ఆ ఆడటానికి వచ్చిన మిత్రులందరికీ జీడిపప్పు ఉప్మాచేసి పెట్టమంటారు" అంది పద్మాక్షి నిట్టూర్పుతూ.

గుండెలు పిండినట్లు అయ్యింది గిరిజ... ఒకరోజు తనముందు కొడుకుచేసిన ప్రతిజ్ఞ గుర్తొచ్చింది. గాంధీగారు చదువుకుందుకు విదేశాలు వెళ్లేముందు తల్లిదగ్గర మాంసం, మద్యపానంకి దూరంగా వుంటానని ప్రతిజ్ఞ చేసారట. అప్పుడు ఆ తల్లి మనసు ఎంతగా ఆనందించిందో తెలియదు గాని అంతకంటే ఎక్కువ ఆనందం కల్గింది గిరిజకు ఆనాడు. ఈనాడు పాపం...

"ఏమిటి అత్తయ్యా! ఏదో ఆలోచిస్తున్నారు. నా మాటలు వినడంలేదా?" అంది పద్మాక్షి.

"లేదమ్మా. చెప్పు వింటున్నాను" అంది గిరిజ ఆ వినబోయే మాటలు తనకు బాధ కల్గిస్తాయని తెలిసినా.

"పేకాట కుటుంబాన్ని ఆర్థికంగా ఎంతగా దిగజారుస్తుందో నాకు తెలుసు అత్తయ్యా! అందుకు మా కుటుంబం ఒక ఉదాహరణ. ఇప్పుడు ఈయన కూడా అదే దారిలో నడుస్తుంటే నాకు ఎంతబాధగా వుంటుందో ఊహించుకోగలరు."

"ఊహించుకోవడం ఎందుకు తల్లీ. నేను ప్రత్యక్షంగా అనుభవిస్తుంటే..." అనుకుంది గిరిజ.

పద్మాక్షి చెప్పడం మొదలుపెట్టింది.

"చదువుకునే రోజుల్లో ఆయనకు ఈ అలవాటు లేదట. ఉద్యోగం వచ్చాకా ఒంటరిగా కొన్నాళ్లు వున్నారు. అప్పుడే బోరుకొట్టి ఈ ఆట నేర్చుకున్నారట. ఈ అలవాటు మొదలై ఎక్కువరోజులు కాకపోయినా ఆయన దానికి ఇంత బానిస కావడం నాకు ఆశ్చర్యం కల్గిస్తోంది. నేను ఎన్నివిధాల నచ్చచెప్పడానికి ప్రయత్నించానో లెక్కలేదు. ఆయనకు ఈ విషయం గురించి మాట్లాడితే చాలు. ఒంటికాలి మీద లేస్తారు. గట్టిగా అరుస్తారు.

"నేను ఏదో దొంగతనం చేసినట్లు ఎందుకలా అరుస్తావు? నేను నా సంపాదన నాకు నచ్చిన తీరులో ఖర్చుపెట్టు కుంటున్నాను. ఈ విషయంలో నువ్వు లెక్చర్ ఇవ్వనవసరంలేదు. అండర్‌స్టాండ్? అంటారు"

తన కొడుకేదో శ్రీరామచంద్రుడనీ, తన భర్త పోలికలు రాలేదనీ తను సంతోషిస్తూవుంటే కథ ఇలా అడ్డం తిరిగిందేమిటి? తండ్రి పోలికలు మువ్మూర్తులా పుణికి పుచ్చుకున్నాడేమిటి?

"ఏం అత్తయ్యా మాట్లాడరు? నా మాటల్లో తప్పువుందా?"

"లేదమ్మా. ఎంత మాత్రం లేదు. ఊహించనిది జరుగుతోందని తెలిసి కొంచెం కలవర పడుతున్నాను. అంతే. తప్పు నీ మాటల్లో లేదమ్మా.. వాడి చేతల్లో వుంది." అంది గిరిజ.

అప్పుడే కోదండం రావడంతో ఆ సంభాషణ అంతటితో ఆగిపోయింది.

ఆ మర్నాడు ఆ ఇల్లు క్లబ్బులాగే తయారయ్యింది. ముక్కున వేలు పెట్టు కుంది గిరిజ.

గొణుక్కుంటూ వంటింట్లో కూర్చుని జీడిపప్పు ఉప్మాతయారుచేసింది పద్మాక్షి. ఆ సాయంత్రం అందరూ వెళ్లిపోయేకా కొడుకుతో అంది గిరిజ—

"కోదండం! నువ్వు మారిపోవడం నాకు చాలా ఆశ్చర్యంగా వుందిరా" ఉలిక్కిపడ్డాడు కోదండం. చిన్నగా నవ్వాడు.

"పోన్లే అమ్మా! జీవితంలో ఏ సరదాలూ లేకపోతే ఏం బాగుంటుంది చెప్పు" అన్నాడు.

"సరదాలు వుండాలి. కాదనను. ఆ సరదా ఇంట్లో వాళ్లందరికీ సరదా కల్గించేదిగా వుండాలి తప్ప బాధ కల్గించకూడదు కదా."

"ఏమిటమ్మా నువ్వు కూడాను. దానిపోరు సరిపోదన్నట్లు నువ్వుకూడా మొదలు పెట్టావు" అన్నాడు ముఖం చిన్నబుచ్చుకుని.

నిట్టూర్చింది గిరిజ.

"నువ్వు పెద్దవాడవు అయిపోయావు బాబూ. నీకు ఏం చెప్పేది? ఒకప్పుడు పేకముక్కలను నువ్వు అసహ్యించుకున్నపుడు ఆనందించాను. ఈరోజు..."

"నువ్విలా బాధపడటంలో అర్థంలేదు.. మార్పు అన్నది మనిషికి సహజం. నేనుకూడా మనిషినే"

ఒళ్లు మండింది గిరిజకు.

"సినిమా డైలాగులు కొట్టకు."

"లేదమ్మా! నేను నిజం చెప్తున్నాను. పాయసం ఎంతబాగుంటుందో దాన్ని తాగని వాడికి తెలియదు. రుచిమాశాక తెల్సింది. అందుకే వదిలి పెట్టలేకపోతున్నాను. ఇందులో వున్న మజా ఏమిటో వివరించి చెప్పగల స్థితిలో వున్నాను. కోపంగా లోపలకు వెళ్లిపోయింది గిరిజ.

ఆ రాత్రంతా ఆమె మనసు బాగోలేదు. కట్టుకున్న ఆశాసౌధాలు కూలిపోయినట్లు తోచింది. తండ్రిని మించిన తనయుడు తనకొడుకు అన్న విషయం ఆమెకు గుర్తువచ్చినప్పుడల్లా మనసులో ముల్లు గుచ్చుకుంటోంది.

ఆమెకు కళ్లముందు పేకముక్కలు కన్పించాయి. అవి తన కుటుంబాన్ని ఎలా నాశనం చేసాయో తెలుసు. కొడుకు కుటుంబాన్ని కూడా అవి నాశనం చెయ్యబోతున్నాయన్న విషయమే ఆమెకు చేదుమాత్ర అయ్యింది.

* * *

రెండురోజుల తర్వాత తిరిగి వెళ్లిపోవ డానికి గిరిజ ప్రయాణం కట్టింది. ఆ రోజే నగజవల్లభరావు దిగేడు.

"మరొక వారంరోజులు వుండిపోదాం. నాకు ఒక్కడికీ తోచక శలవు పెట్టి వచ్చాను" అన్నాడు.

"ఆ మర్నాడు కూతుర్ని చూసిపోదామని ఫణీశయనరావు, కావేరమ్మ వచ్చారు. ఆ సాయంత్రం ఫణీశయనరావు అన్నాడు—

"బోరు కొడుతోంది అల్లుడూ.. ఈ ఊర్లో ఆడుతున్న సినిమాలు అన్నీ నేను చూసినవే"

"అవున్రా అబ్బాయి. నా సంగతీ డిటోయే.

"ఏం చేద్దాం?" అన్నాడు కోదండం.

ఒక నిముషం ఆలోచించాడు.

"మనం ముగ్గురం పేకాడు కుందామా?" అన్నాడు కోదండం.

"నువ్వు ఆడతావా?" అంటూ ఆశ్చర్యపోయాడు నగజవల్లభరావు.

"అవును. నేర్చుకున్నాను..." అన్నాడు కోదండం.

"శభాష్" నాకు తగిన కొడుకువి అన్నాడు నగజవల్లభరావు ఆనందంగా.

"గుడ్.. నాకు సరైన అల్లుడు దొరికాడు." అన్నాడు ఫణీశయనరావు సంతోషంగా. ఇక ఆలస్యం చెయ్యకుండా ముక్కలు పంచుకుని ఆట మొదలుపెట్టారు ముగ్గురూ.

వంటింట్లోకి ఆజ్ఞ వెళ్ళింది .. వేడిగా టిఫిన్ చెయ్యమని.

పళ్లునూరుకుంటూ గిరిజ స్టౌ వెలిగించింది.

కోపంతో కుతకుతలాడుతూ మూకుడులో పోపు వేయించింది పద్మాక్షి.

మనసు భగ్గుమంటుండగా కాగిన నీళ్లలో రవ్వపోసి ఉప్మా కలియబెట్టింది కావేరమ్మ. అది... జీడిపప్పు ఉప్మా.

హాల్లో మగవాళ్లు ముగ్గురూ తమ 'ఆరోగ్యం'తో ఆనందిస్తున్నారు.

వంటింట్లో ఆడవాళ్ల ముగ్గురిలోనూ అగ్ని జ్వాలలు.

*

